## క్లుప్తంగా

### గ్రంథాలయాలు విజ్ఞాన కేంద్రాలు



ఇందిరాగాంధీ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న విద్యార్థులు

ఏలూరు రూరల్ : బాలబాలికలకు విజ్ఞానం వినోదం అందించడంతో గ్రంథాలయాలు కీలక భూమిక పోషిస్తున్నాయని బీకేఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండి వెంకటేశ్వరరావు అన్నారు. గ్రంథాలయ వారోత్సవాలు ముగింపు సందర్భంగా సోమవారం చాటపర్రు గ్రంథాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయాల్లో చదువుకున్న అనేక మంది విద్యార్థులు ఉద్యోగులు సాధించారని గుర్తు చేశారు. వారోత్సవాలు సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వక్తృత్వ, వ్యాసరచన, చిత్రలేఖనం పోటీల్లో ప్రతిభ చాటిన వారికి బహుమతులు అందజేశారు. అతిథులు, విద్యార్థులు మాజీ ప్రధాని ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రిటైర్డ్ లైబ్రేరియన్ దొడ్డపు నేని రాధాకృష్ణ, అధ్యాపకులు పి.సూర్యారావు, పి.రాము, రామకృష్ణ, పొట్టేలు పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

### 26న విజయవాడలో కోటి దీపోత్సవం

దెందులూరు: ఈ నెల 26న విజయవాడ కనక దుర్గమ్మ ఆలయంలో కోటిలింగార్చన మహోత్సవానికి ఎంపీ కోటగిరి శ్రీధర్ హాజరుకావాలని ఆలయ బోర్డు డైరెక్టర్ తొత్తడి వేద కుమారి ఆహ్వానించారు. సోమవారం ఎంపీ క్యాంపు కార్యాలయంలో ఆహ్వానపత్రాన్ని ఎంపీ శ్రీధర్‌కు అందజేశారు. వైభవంగా నిర్వహించనున్న ఈ కోటి దీపోత్సవాన్ని నిర్వహించేందుకు ఆలయ ట్రస్టు సభ్యులు ఏర్పాట్లు పూర్తి చేశారని వేదకుమారి తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు కృష్ణ పాల్గొన్నారు.

### విజేతలకు బహుమతుల అందజేత

దెందులూరు: గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని పోతునూరు సర్పంచ్ బోదుల స్వరూప్, పాఠశాల హెచ్‌ఎం ఎం.వెంకట మధుసూదనరావు అన్నారు. సోమవారం పోతునూరు గ్రంథాలయంలో గ్రంథాలయాధికారి రాంబాబు ఆధ్వర్యంలో గ్రంథాలయ వారోత్సవాల్లో నిర్వహించిన పోటీల్లో సీనియర్, జూనియర్ విభాగాలో 50 మంది విద్యార్థులకు బహుమతుల అందజేశారు. సోమవరప్పాడు గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి చల్లపల్లి వెంకటేశ్వరరావు, చల్లపల్లి చారిటబుల్ ట్రస్టు చైర్‌పర్సన్ ఆధ్వర్యంలో విజేతలకు బహుమతులకు పంపిణీ చేశారు. సోమవారం సోమవరప్పాడులోని క్రీడల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులను చైర్‌పర్సన్ గిరిజా దేవి, గ్రామ నాయకులు చల్లపల్లి కృష్ణ, అల్లూరి వెంకటేశ్వరరావు, వీఆర్‌ఓ ప్రసాద్ అందజేశారు.

# సీఎం జగన్ పథకాలు దేశానికే ఆదర్శం

పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెదబాబు



ఏలూరు టౌన్: 16వ డివిజన్‌లో సంక్షేమ బోర్డును ఆవిష్కరిస్తున్న నాయకులు



ఏలూరు రూరల్ : జాలిపూడిలో లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరిస్తున్న నాయకులు

ఏలూరు టౌన్: రాష్ట్రంలో పేదల సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తోన్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయని వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి, కోఆప్షన్ సభ్యుడు ఎస్‌ఎంఆర్ పెదబాబు కోరారు. ఏలూరు వన్‌టౌన్ 16వ డివిజన్ అరుంధతీపేట సచివాలయం వద్ద వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమంలో ప్రజలు, పార్టీ కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. డివిజన్ కార్పొరేటర్ జిజ్జువరపు విజయనిర్మల ఆధ్వర్యంలో జగనన్నే మా నమ్మకం - వార్డుకు పోదాం అనే కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్‌ఎంఆర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారం చేపట్టిన నాలుగున్నరేళ్ల కాలంలో పేదల బతుకుల్లో సమూలంగా మార్పులు తీసుకురావాలనే కాంక్షతో పనిచేస్తున్నారని తెలిపారు. 16వ డివిజన్‌లోని రెండు సచివాలయాల పరిధిలో రూ.30 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు అందించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తశుద్ధిని ప్రజలు గుర్తించాలని కోరారు. టీడీపీ హయాంలో ప్రభుత్వం ఏమీ చేయకుండానే అర్భాటాలు చేసుకుందని, కానీ సీఎం జగనన్న రూ.2.46 లక్షల కోట్లు సంక్షేమ పథకాల ద్వారా పేదలకు పంపిణీ చేసినా పబ్లిసిటీ చేసుకోలేదని తెలిపారు. పార్టీ క్లస్టర్-1 అధ్యక్షుడు సుంకర చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆళ్ల నాని సారథ్యంలో నియోజకవర్గంలో ప్రజలకు ఎన్నడూలేని విధంగా సంక్షేమం, అభివృద్ధి చేసి చూపించామని తెలిపారు. నగరం అభివృద్ధికి వందలకోట్లు నిధులు ఖర్చు చేస్తున్నారని, 30 వేలకు పైగా పేదలకు ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారని గుర్తు చేశారు. పార్టీ యువజన అధ్యక్షుడు జిజ్జువరపు రమేష్ మాట్లాడుతూ ఏలూరు జిల్లా ప్రజల చిరకాల స్వప్నం ప్రభుత్వ మెడికల్ కళాశాల ఏర్పాటు చేయటం అభినందనీయన్నారు. గతంలో చంద్రబాబు హయాంలో హామీలన్నీ మాటలకే పరిమితం కాగా, జగనన్న పాలనలో మాటలు లేవని, చేతల్లోనే చేసి చూపిస్తున్నారని వివరించారు. తొలుత డివిజన్‌లో పార్టీ జెండాను, రూ.30 కోట్ల నిధులతో అందజేసిన సంక్షేమ పథకాల బోర్డును వారు ఆవిష్కరించారు. కార్యక్రమంలో జేసీఎస్ జిల్లా కన్వీనర్ వైఎస్‌వీ శివరావు, జేసీఎస్ ఏలూరు నియోజకవర్గం క్లస్టర్-1 కన్వీనర్ మోటమర్రి సదానందం, మహిళా అధ్యక్షురాలు రాధా, డివిజన్‌లోని పార్టీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

**జగన్ పాలనలో పేదలకు పట్టం**

ఏలూరు రూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకే పట్టం కట్టారని ఎంపీపీ పెన్మెత్స శ్రీనివాసరాజు అన్నారు. గురువారం ఏలూరు రూరల్ మండలం జాలిపూడిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ఏళ్ల తరబడి అణగారిన పేదలను అన్ని రంగాల్లో అభివృద్ధి బాట పట్టించిన ఘనత సీఎం జగన్‌కే దక్కిందన్నారు. బడుగు, బలహీనవర్గాలు సంక్షేమ పథకాల లబ్ధి పొందారని వివరించారు. దెందులూరు ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ప్రతి గ్రామంలోనూ అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు. ఓవర్‌హెడ్ ట్యాంకు, ఇంటింటికీ కుళాయి, పేదలకు ఇంటి స్థలం, సీసీరోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థ ఏర్పాటు చేశారని చెప్పారు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు తేరా ఆనంద్ మట్లాడుతూ కులం, మతం, వర్గం లేకుండా పార్టీలకు అతీతంగా పాలన సాగించిన ఏకైక నాయకుడు వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి మాత్రమేనని కొనియాడారు. ప్రతి ఇంటిలో ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తులు పథకాలు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. గ్రామంలో కోట్ల రూపాయలతో సంక్షేమ, అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేయడం విశేషమని అన్నారు. తొలుత నాయకులు, అధికారులు గ్రామంలో అభివృద్ధి పనుల పేర్కొన్న ఫ్లెక్సీ అవిష్కరించి, పార్టీ జెండా ఎగరేశారు. అనంతరం ఇంటింటికీ తిరిగి అభివృద్ధిని వివరించారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.ప్రజవి, సర్పంచ్ వీధి నవ్య, ఎంపీటీసీ కాకర్ల తంబి, పార్టీ గ్రామధ్యక్షుడు మధ్యాహ్నపు వాసు, ఇంటి చార్లీ, బల్ల స్వామిదాసు, ముద్రబోయిన రాజేష్, ఆత్రగడ్డ కొండలరావు, నారాయణరావు, జేమ్స్, నాని తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా కార్తీక సోమవార పూజలు



శనివారపుపేట శివాలయ ధ్వజస్తంభం వద్ద పూజ చేస్తున్న మహిళలు



ఏలూరు అగ్రహారం పాత శివాలయంలో స్వామివారిని దర్శించుకుంటున్న భక్తులు



స్వామి వారికి అభిషేకం చేస్తున్న అర్చకులు

ఏలూరు (ఆర్‌ఆర్‌పేట): కార్తీక మాసం తొలి సోమవారం పర్వదినం సందర్భంగా నగరంలోని పలు శైవక్షేత్రాల్లో విశేష పూజలు చేశారు. పత్తేబాద చౌడేశ్వరి రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో పూర్వాషాడ నక్షత్రంతో నిత్యపూజలు నిర్వహించారు. అనంతరం మహన్యాస పూర్వక అభిషేకాలు నిర్వహించి తీర్థ ప్రసాద వినియోగం చేశారు. సాయంత్రం ఆకాశదీప పూజ చేసి స్వామి వారికి విశేష అలంకరణ చేశారు. ఆలయ అర్చకులు కొడమంచిలి లక్ష్మణరావు విశేష పూజల చేయగా, కార్యనిర్వహణాధికారి డి.శంకరరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు. స్థానిక దొండపాడు శ్రీ నం దత్తనాథ క్షేత్రంలో సర్వదోష పరిహారక విశ్వేశ్వర స్వామికి ఉదయం మహన్యాస పారాయణ, లఘున్యాస పూర్వక ఏకవార రుద్రాభిషేకాలు చేసి అనంతరం విశేష అలంకరణ, అర్చన చేశారు. సాయంత్రం ప్రదోషకాల అర్చన, రుద్ర త్రిశతి నామార్చన, బిల్వార్చన, శివ సహస్రనామ పారాయణ చేసి నీరాజన మంత్రపుష్పాలు సమర్పించారు. క్షేత్రం అర్చకులు ఘంటసాల రామకృష్ణ విశేష పూజలు చేయగా, వ్యవస్థాపక ట్రస్టీ వేణుగోపాల్ లునాని, కార్యదర్శి కాకి బాబు కార్యక్రమాలను పర్యవేక్షించారు. శనివారపుపేట శివాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. పవర్‌పేట కాశీ అన్నపూర్ణ సమేత విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో తెల్లవారు జాము నుంచి భక్తుల గోత్రనామాలతో స్వామి వారికి రుద్రాభిషేకం చేశారు. అన్నపూర్ణ అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి విశేష అలంకరణ చేసి, ఆకాశదీప పూజ, విశేష హారతి సేవలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కందుకూరి రామబ్రహ్మానంద శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించగా కార్యనిర్వహణాధికారి ఎం రామాంజనేయులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# కఠారి ఆశయాలు సాధిద్దాం



కఠారి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

ఏలూరు (టూటౌన్): బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పాటుపడిన మాజీ ఎమ్మెల్యే కఠారి ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ పనిచేయాలని అఖిల భారత యాదవ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉక్కుసూరి గోపాలకృష్ణ, జిల్లా అధ్యక్షుడు చిదరబోయిన శ్రీనివాస్‌లు పిలుపునిచ్చారు. కఠారి 23వ వర్ధంతి సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ సెంటర్‌లోని ఆయన విగ్రహం వద్ద జిల్లా, నగర యాదవ సంఘాల ఆధ్వర్యంలో సోమవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కఠారి సత్యనారాయణ కృష్ణా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా, రెండుసార్లు ఎమ్మెల్యేగా, మున్సిపల్ చైర్మన్‌గా, పలు బహుజన సంఘాల నాయకునిగా పనిచేసారని నాయకులు గుర్తుచేశారు. ఆయన మాజీ సీఎం నందమూరి తారక రామారావు పైనే పోటీ చేశారని, దీంతో ఆయన్ని మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఉక్కు కఠారిగా పిలిచేవారని తెలిపారు. కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు కిలారపు బుజ్జి, నగర అధ్యక్షుడు బొట్టా అజయ్,నాయకులు కిలారపు జగదీష్, ఆకుల గంగాధర్, బోగా రాజేష్, పెద్దిబోయిన హరనాథ్, పిలగల కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

# ‘వాక్ విత్ అంబటి, కొఠారు’కు విశేష స్పందన



పాదయాత్రగా వస్తున్న ప్రముఖ క్రికెటర్ అంబటి, ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, జెడ్పీ చైర్ పర్సన్ పద్మశ్రీ

పెదపాడు: రాష్ట్రాభివృద్ధికి యువత ముందుకురావాలని ప్రముఖ క్రికెటర్ అంబటి తిరుపతి రాయుడు పిలుపు నిచ్చారు. పెదపాడు మండలంలోని వట్లూరు సౌభాగ్యలక్ష్మి నగర్ నుంచి సీఆర్‌ఆర్ ఇంజినీరింగ్ కళాశాల వరకు విద్యార్థులతో వాక్ విత్ అంబటి రాయుడు, కొఠారు అబ్బయ్యచౌదరి కార్యక్రమాన్ని జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ, స్థానిక నాయకులతో కలిసి సోమవారం నిర్వహించారు. రెండు కిలోమీటర్లుకు పైగా నడిచి యువతను ఉత్తేజ పరిచారు. అడుగడుగునా విద్యార్థులు రాయుడుతో కలిసి సెల్ఫీ తిగేందుకు, ఆటోగ్రాఫ్ తీసుకునేందుకు పోటీ పడ్డారు. వట్లూరు సీఆర్‌ఆర్ మహిళా కళాశాల వద్ద విద్యార్థినులు ఆయనకు స్వాగతం పలికారు. అక్కడ నుంచి సీఆర్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు మైదానంలో సీఆర్‌ఆర్ కళాశాల, రామచంద్ర ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహించనున్న ఫ్రెండ్లీ క్రికెట్ మ్యాచ్‌కు టాస్ వేశారు. అనంతరం ఆయన విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్రాభివృద్ధికి సహకారం అందిస్తారా అంటూ యువతను ప్రశ్నించడంతో సహకారం అందిస్తామంటూ వారు నినదించారు. విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం వట్లూరులో నిర్వహించిన రూ.2 కోట్లకు పైగా నిధులతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీ కోటగిరి శ్రీధర్ పాల్గొని సంఘీభావం తెలిపారు. దెందులూరు ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, జెడ్పీటీసీ నిట్టా నవలీలాకాంతం, రైస్ మిల్లర్స్ అసోయేషన్ అధ్యక్షుడు ఆళ్ల సతీష్‌చౌదరి, స్థానిక సర్పంచ్ గుజ్జుల రత్నకుమారి ఎంపీటీసీలు వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఎంపీటీసీలు నాయకులు పాల్గొన్నారు.

# అన్నివర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయం

- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి
- దోసపాడులో గడపగడపకు మన ప్రభుత్వం



ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

దెందులూరు: అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి, సంక్షేమం, మౌలిక వసతుల కల్పన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి అన్నారు. సోమవారం దోసపాడులో మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, ఎంపీటీసీ పెద్దిశెట్టి రోహిణి, మాజీ ఎంపీటీసీ సూరిశెట్టి సుధాకర్, వైఎస్సార్ సీపీ నాయకులు మహేంద్ర, నల్లమిల్లి లక్ష్మణరావు, రవి, మారయ్య ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం, ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి తొలుత దివంగత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా మేనిఫెస్టోలో హామీలను 98 శాతం అమలు చేసిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కిందన్నారు. ప్రజల అభ్యున్నతి, సంక్షేమానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిబద్ధతో కృషి చేసినందునే ప్రజల వద్దకు వెళ్లి మరోసారి వారి మద్దతు ధైర్యంగా కోరుతున్నామన్నారు. నాలుగున్నరేళ్లలో జరిగిన అభివృద్ధిని ఆయన ప్రజలకు వివరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రానున్న కాలంలో మరింత అభివృద్ధి సంక్షేమం, గ్రామగ్రామాన జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ నిట్టా లీలానవకాంతం గంగరాజు, ఎంపీటీసీ బొమ్మనబోయిన సుమలత, నాయకులు, కార్యకర్తలు, గృహసారథులు పాల్గొన్నారు.

## కూరగాయల ధరలు

ఏలూరు నగరంలోని రైతు బజార్లలో కూరగాయల ధరలు

| కూరగాయలు | కిలో ధర | కూరగాయలు | కిలో ధర |
|---|---|---|---|
| టమాటాలు | 34 | అరటి కాయ (1) | 07-10 |
| వంకాయలు (గులాబీ) | 40 | చిక్కుడు కాయలు | 54 |
| వంకాయలు (కాంతులు) | 44 | చామదుంపలు | 40 |
| వంకాయలు (తెలుపు) | 40 | ములక్కాడలు | 07-10 |
| బెండకాయలు | 32 | కంద | 60 |
| పచ్చిమిర్చి | 38 | బీట్‌రూట్ | 40 |
| కాకర కాయలు | 34 | కీరా దోస | 48 |
| బీరకాయలు | 40-18 | ఫ్రెంచ్‌బీన్స్ | 96 |
| బీరకాయలు (పందిరి) | 30 | అల్లం | 120 |
| క్యాబేజీ | 22 | కొత్తిమీర (కట్ట) | 23 |
| క్యారెట్ | 46 | పాలకూర | 10 |
| దొండకాయలు | 28 | చుక్కకూర | 10 |
| బంగాళదుంపలు | 26 | తోటకూర | 10 |
| ఉల్లిపాయలు | 45-55 | గోంగూర | 06 |
| గోరుచిక్కుడు | 44 | పుదీనా | 05 |
| దోసకాయలు | 28 | బఠాణీ | -- |
| ఆనబకాయ (1) | 15-20 | క్యాప్సికమ్ | 68 |
| పొట్లకాయ(1) | 15-20 | చిలకడదుంప | 28 |

## ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

### ఏసీ బస్సులు..

| బస్సు రూటు | సమయం | అందుబాటులో ఉన్న సీట్లు |
|---|---|---|
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర) | 21.00 | 34 |
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర) | 21.00 | 31 |
| ఏలూరు - బీహెచ్‌ఈఎల్ (అమరావతి) | 22.00 | 40 |
| ఏలూరు - తిరుపతి(ఇంద్ర) | 19.00 | 36 |

### సూపర్ లగ్జరీ

| బస్సు రూటు | సమయం | సర్వీస్ నంబర్ | అందుబాటులో ఉన్న సీట్లు |
|---|---|---|---|
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ | 21.45 | 4820 | 20 |
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా కే.కోట | 19.30 | 4796 | 09 |
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా రామచంద్రపురం | 19.45 | 4798 | 17 |
| ఏలూరు -బీహెచ్‌ఈఎల్ వయా ఖమ్మం | 21.00 | 4804 | 33 |
| ఏలూరు -జీడిమెట్ల వయా ఖమ్మం | 20.15 | 4822 | 24 |
| ఏలూరు -ఈసీఐఎల్ | 22.30 | 4814 | 24 |
| ఏలూరు - విశాఖపట్నం | 12.00 | 4840 | 33 |
| ఏలూరు -తిరుపతి | 16.00 | 4830 | 30 |

### దేశ అభివృద్ధికి బాలలు, యువత కీలకం

పెదవేగి : దేశం అభివృద్ధికి బాలలు, యువత కీలకమని నవజీవన్ బాల భవన్ జోనల్ కో ఆర్డినేటర్ బి నెహేమియా అన్నారు. పెదవేగి మండలం కొప్పాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో సోమవారం బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు మాదక ద్రవ్యాల నిర్మూలనలో బాలలు, యువత పాత్ర అంశంపై అవగాహన ర్యాలీ, పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ మాట్లాడుతూ యువత అందరికీ ఆదర్శంగా నిలవాలని, మత్తు పదార్థాలకు, చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ సత్ప్రవర్తనతో సమాజంలో గొప్పగా కీర్తి ప్రతిష్టలు సంపాదించాలని సూచించారు. మాదక ద్రవ్యాల నిర్ములనలో బాలలు, యువత పాత్ర అనే అంశంపై ఉపన్యాస పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్ డి రజిత, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శైలజ, ఉపాధ్యాయులు బి మోహనరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

### మద్ది అంజన్నకు లక్షార్చన

జంగారెడ్డిగూడెం రూరల్: కార్తీక మాస మహోత్సవాల్లో భాగంగా గురవాయిగూడెం మద్ది ఆంజనేయస్వామి వారికి సోమవారం లక్ష తమలపాకులతో లక్షార్చన పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు, పండితులు స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. నిరంతర నామ సంకీర్తన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ఈవో ఆకుల కొండలరావు, ఆలయ పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు పాల్గొన్నారు.

### బాలికను వేధిస్తున్న యువకుడికి రిమాండ్

భీమడోలు: బాలికను వేధిస్తున్న ఓ యువకుడ్ని భీమడోలు పోలీసులు అరెస్ట్ చేసారు. అతన్ని సోమవారం భీమడోలు కోర్టులో హాజరుపర్చగా మేజిస్ట్రేట్ రిమాండ్ విధించారని ఎస్సై చావా సురేష్‌కుమార్ సోమవారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. పూళ్ల గ్రామానికి చెందిన యార్లపాటి సురేంద్ర అదే గ్రామానికి చెందిన బాలికను కాలేజీకి వెళ్లి వస్తున్న సమయంలో కొంతకాలంగా వేధిస్తున్నాడు. సురేంద్ర వేధింపులు ఎక్కువ కావడంతో బాలిక కాలేజీకి వెళ్లడం మానేసింది. సురేంద్ర వేధింపులు కొనసాగడం, ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించడంతో విసిగిపోయిన బాలిక సురేంద్రపై భీమడోలు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. హెచ్‌సీ సూరిశెట్టి శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అనంతరం నిందితుడు సురేంద్రను అరెస్ట్ చేసి కోర్టులో హాజరపర్చామని ఎస్సై తెలిపారు.

### అగ్నిప్రమాద బాధితులకు ఆర్థిక సాయం



బాధితులను పరామర్శించి ఆర్థిక సాయం అందించిన కామిరెడ్డి నాని

దెందులూరు: దెందులూరు మండలం రామారావు గూడెంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దుగ్గిరాల పద్మరాజు ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో వారు నిరాశ్రయులయ్యారు. సోమవారం ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఆదేశాల మేరకు బాధితులకు ఆర్థిక సాయం అందించామని మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని అన్నారు. ఈ సందర్భంగా నాని మాట్లాడుతూ పూర్తిగా ఇల్లు దగ్ధం కావడంతో పద్మరాజుకు రూ. 50 వేలు ఆర్థిక సాయాన్ని మండల పార్టీ అధ్యక్షుడు కామిరెడ్డి నాని, జోగన్నపాలెం సొసైటీ చైర్మన్ పాకలపాటి శ్రీనివాస్, సర్పంచ్ పర్వతనేని శ్రావణి సుధీర్, ఎంపీటీసీ కాలి ఇస్రాయేలు, పార్టీ నాయకులు పుల్లా ప్రసాద్, పర్వతనేని రాజు, పేరం రామకృష్ణ, నరేంద్ర, బాజీ, కొత్తపల్లి సుబ్బారావు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**శ్రీరామవరంలో...**

దెందులూరు మండలం శ్రీరామవరంలో ఆదివా రం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పెనుమాక గోతి య్య ఇల్లు పూర్తిగా దగ్ధం కావడంతో వారిని పరామర్శించి రూ. 15వేలు ఆర్థిక సహాయాన్ని కామిరెడ్డి నాని అందించారు. కార్యక్రమంలో జోగన్నపాలెం సొసైటీ చైర్మన్ పాకలపాటి శ్రీనివాస్ పాల్గొన్నారు.